నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

బుధవారం 01, నవంబర్ 2023 | పేజీలు: 04




ఎంపీ ప్రభాకర్‌రెడ్డి కుటుంబ సభ్యులకు

## మంత్రి ఎర్రబెల్లి పరామర్శ

2

### ప్రజా తెలంగాణ సాధిద్దాం.. దొరల తెలంగాణను

# తరిమికొడదాం..



### దొరలపాలలో ధగా అవుతున్న తెలంగాణ

- ప్రాజెక్టుల పేరుతో లక్ష కోట్లు దండుకున్న కేసీఆర్ కుటుంబం
- బీఆర్ఎస్-బీజేపీ ప్రభుత్వాలను నమ్మొద్దు
- ధరణి పేరుతో రైతులను మోసం చేస్తున్న ప్రభుత్వం..
- కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీ స్కీముల హామీల నెరవేరుస్తుంది
- కొల్లాపూర్ పాలమూరు ప్రజాభేరి బహిరంగ సభకు తరలివచ్చిన కాంగ్రెస్ దళం
- పాలమూరు 14 అసెంబ్లీలలో కాంగ్రెస్ విజయఢంకా మోగిద్దాం

ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ అక్టోబర్ 31:

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత దొరల పాలనలో తెలంగాణ ప్రజలు బందీలుగా మారారని, ప్రజల తెలంగాణ మిగతా 2లో..

### చంద్రబాబుకు బెయిల్ మంజూరు పట్ల

# టీడీపీ నేతల హర్షం

### సంబురాలు జరుపుకున్న ఎల్బీనగర్ టీడీపీ నాయకులు

హైదరబాద్, (నేటి ఫోకస్ న్యూస్)-అక్టోబర్ 31:

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడుకి బెయిల్ లభించడం పట్ల హైదరాబాద్ ఎల్బీనగర్ పనామా సెంటర్లో వనస్థలిపురం డివిజన్ అధ్యక్షులు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలలు వేసి టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా టీడీపీ నాయకులు స్వీట్లు పంచి టపకులు కాల్చి సంబురాలు మిగతా 2లో..






# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి

### పాలకుర్తి నియోజకవర్గం అభ్యర్థి యశస్వినీ రెడ్డి

కొడకండ్ల (నేటి ఫోకస్ న్యూస్) అక్టోబర్ 31:

కాంగ్రెస్‌తోనే గిరిజనుల అభివృద్ధి జరిగిందని పాలకుర్తి కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి మామిండ్ల యశస్వినీ రెడ్డి అన్నారు . కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని గుమ్ములబండ తండా, హక్య తండా, కడ గుట్టతండా, రామవరం,రామేశ్వరం పలు తండా లలో బతుకమ్మ, బొనాలతో, డప్పులతో, గజమాలతో ఆమెకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే జరిగిందని, బీఆర్ఎస్ పార్టీ గిరిజనులకు మీటర్ పెట్టి కరెంట్ బిల్లులు వసూలు చేస్తుందని, తండాలను గ్రామ పంచాయితీలుగా చేసి ఇల్లు బిల్లులు , నల్లా బిల్లులు వసూలు చేస్తూ, గిరిజనులను నయా వంచనీయంగ మోసం చేస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు ఇందిరమ్మ ఇల్లులు ఇచ్చిందని , పది సంవత్సరాల పాటు అధికారంలో మిగతా 2లో..

# ప్రజా తెలంగాణ సాధిద్దాం.. దొరల తెలంగాణ తరిమికొడదాం





(మొదటిపేజీ తరువాయి..)

సాధించుకునే రోజులు దగ్గరపడ్డాయి, దొరల తెలంగాణ ను తరిమికొడదాం అని కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి ప్రధాన కార్యదర్శి రాహుల్ గాంధీ అన్నారు. మంగళవారం తలపెట్టిన పాలమూరు ప్రజా బేరి బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా ఏఐసిసి ప్రధాన కార్యదర్శి రాహుల్ గాంధీ రావడం జరిగింది. ఈ భారీ బహిరంగ సభకు నాగర్ కర్నూల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి రాహుల్ గాంధీ మాట్లాడుతూ....... దొరల పాలనలో తెలంగాణ ప్రజలు దగా పడుతున్నారని, తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకే సోనియామ్మ తెలంగాణ రాష్ట్రం ఇవ్వడం జరిగిందన్నారు. మనం సాధించుకున్న తెలంగాణలో దొరల కుటుంబ పాలన కొనసాగుతుందని విమర్శించారు. ప్రాజెక్టుల పేరుతో వేలకోట్ల రూపాయలు దండుకుంటూ ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. లక్ష కోట్ల రూపాయలతో కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేశామని గొప్పలు చెప్పుకున్న బీఆర్ఎస్ ప్రభుత్వం, కట్టిన సంవత్సరంలోపే కాళేశ్వరం ప్రాజెక్టు కుంగి శిథిల వ్యవస్థకు చేరడం మీ పనితీరు ఎలా ఉందో ప్రజలు గమనిస్తున్నారన్నారు. నాడు కాంగ్రెస్ హయాంలో ప్రాజెక్టులు కట్టిన నాణ్యతతో నేటి వరకు గుర్తుండిపోయే విధంగా ఉన్నాయన్నారు. బీఆర్ఎస్, బిజెపి ప్రభుత్వాలు తెలంగాణ ప్రజలను నిలువుతో పొడిచేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. ధరణి పేరుతో రైతులను దగా పెడుతు, మోసం చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత శాఖలు కేసీఆర్ కుటుంబ పాలనలో బందీలుగా మారాయి అన్నారు.

పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలు నమ్మి రెండుసార్లు ముఖ్యమంత్రిని చేస్తే ప్రజలను నట్టేట ముంచారని పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి విమర్శించారు. మూడోసారి ముఖ్యమంత్రి అయితే లక్షల కోట్లు రాబందువుగా మారతాడన్నారు. 2004 నుండి తెలంగాణ ఉద్యమం తీవ్ర రూపంలో ఉన్న విషయం తెలుసుకొని 2014 లో సోనియమ్మ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిందన్నారు. నాలుగున్నర కోట్ల ప్రజలకు తెలంగాణ రాష్ట్రం ఎవరిచ్చారో తెలుసునన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో 14 అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. ఆనాడు తెలంగాణ ప్రజల గోస చూసి కాంగ్రెస్ ప్రభుత్వం నెట్టెంపాడు, బీమా, కల్వకుర్తి ఎత్తిపోతల, కోయిల్ సాగర్ ప్రాజెక్టులను ఎంతో నాణ్యతతో పాటు ప్రతిష్టాత్మకంగా నిర్మాణ పనులు చేపట్టారు అన్నారు. నాడు ప్రాజెక్టుల ద్వారానే నేడు పాలమూరు జిల్లాకు నీళ్లు అందుతున్నాయి అన్నారు. పసిడి పంటల జిల్లాగా పాలమూరు కలకలలాడుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 6 గ్యారంటీ అమలుపరుస్తూ ప్రజలకు చేరవేస్తుందన్నారు. కొల్లాపూర్ బహిరంగ సభ కాంగ్రెస్ గెలుపు కు దిక్సూచి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇంద్రమ్మ రాజ్యం రావాలన్నారు. మీ ప్రాంత వాసిని, నల్లమల్ల స్థితిగతులు తెలిసిన వాడిని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు బీఫారములు నా చేతుల మీద ఇవ్వడం ఎంతో సంతోషం గా అన్నారు. ప్రజలు ఒక్కసారి కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో, జిల్లాలలో ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటరు మహాశయులను సభాముఖంగా కోరారు. బీఆర్ఎస్ పార్టీ కుటుంబ పాలన తరిమికొట్టి కాంగ్రెస్ పార్టీని సాధించుకుందాం మన్నారు.

మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ప్రజలందరూ ప్రశాంతతతో ఉండాలని అలాంటిది కేసీఆర్ అవినీతి పాలనలో అన్ని వర్గాల ప్రజలను నిలువు దోపిడీ చేస్తూ పాలన కొనసాగిస్తున్నారు తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది ముమ్మాటికి సోనియా అమ్మనే అన్నారు. ఆనాడు కాంగ్రెస్ హయాంలో మహాత్మా గాంధీ నెట్టెంపాడు బీమా, కల్వకుర్తి ఎత్తిపోతల వంటి అనేకమైన ప్రాజెక్టులను నిర్మనత్మకంగా దూరదృష్టి, నాణ్యతతో కూడిన పనులు చేపట్టారన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో దేశ ప్రజల శ్రేయోభిలాషి కోసం అధికారం చేపట్టారని గుర్తు పాలకుల త్యాగాల పరిపుష్టితో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. పాలమూరు పౌరుషానికి కేసీఆర్ అహంకారం కి ఈ ఎన్నికల పోటీలు కొనసాగుతాయని గుర్తు చేశారు. కెసిఆర్ డబ్బు సంచులను నమ్ముకొని ఓటర్లను మభ్యపెట్టడానికి ముందుకు వెళ్తున్నారని ఘాటుగా విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి ఎంతో చరిత్ర ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే సంబంధం జరుగుతుందని ఉద్దేశంతో ప్రజలు ముఖ్య నాయకులు బీఆర్ఎస్ పార్టీకి సలాం చెబుతూ కాంగ్రెస్ గూటికి చేరుతున్నారు. ఈ కార్యక్రమంలో భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, హనుమంతరావు, మల్లు రవి, వంశీ చందు రెడ్డి, వినోద్ కుమార్, జగదీశ్వర్ రావు, సరిత, కూచిపూడి దామోదర్ రెడ్డిలతో మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, వేలాదిమంది ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎంపీ ప్రభాకర్‌రెడ్డి కుటుంబ సభ్యులకు
# ఎర్రబెల్లి పరామర్శ



**హైదరాబాద్ (నేటి ఫోకస్ న్యూస్)అక్టోబర్ 31:**
హత్యాయత్నానికి గురైె హైద్రాబాద్ లోని యశోద ఆస్పత్రి ఐసీయూ లో చికిత్స పొందుతున్న ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకొని, మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,అధైర్య పడవద్దని ప్రభుత్వం నుండి పూర్తి సహకారం ఉంటుందని,త్వరలోనే వారు కోలుకొని ప్రజా క్షేత్రంలోకి వస్తారని వారి కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ ఇటువంటి దాడులు ప్రజాస్వామ్యంలో తగవని,ప్రజాస్వామ్యం పై నమ్మకం లేని వారు ఇటువంటి దాడులకు పాల్పడతారని, అలాంటి వాళ్లకు ఓటు అనే ఆయుధంతో సరైన సమాధానం చెప్పాలని,ప్రతి ఒక్కరు కూడా రాజకీయాలకు అతీతంగా హుందాతనం ప్రదర్శించాలని,రక్తపాత రాజకీయాలు తెలంగాణ చరిత్రలోనే లేవని తెలిపారు.

# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి

(మొదటిపేజీ తరువాయి..)

ఉన్న ఈ బీఆర్ఎస్ పార్టీ కనీసం డబుల్ బెడ్ రూమ్ ల పథకం ప్రారంభించి తండా కు ఒకటి కూడా ఇవ్వలేదని, తండాలకు ఎం అభివృద్ధి చేయలేదని , అసెంబ్లీ, మీడియా సాక్షిగా గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్లు ఇస్తానని మోసం చేసి,గిరిజన బంధు ఇస్తానని మోసం చేసిన బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయొద్దని,ఓట్లు అడగడానికి వచ్చిన బీఆర్ఎస్ పార్టీ నాయకులను ప్రతి తండాలలో నిలదీసి అడగాలని కార్యకర్తలకు ,గ్రామస్తులకు సూచించారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులకు ఉద్యోగాలలో, పదోన్నతిలో, ప్రభుత్వ సీట్లలో పది శాతం రిజర్వేషన్లను ఇచ్చి, గిరిజన యువతను ,నాయకులకు న్యాయం చేసిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజా ఆదరణ ఊహించనంత అనూహ్యమైన స్పందన ఉందని ,ప్రజలు బీఆర్ఎస్ పార్టీ మీద కోపంగా ఉన్నారని , మండలం లో మంత్రి దయాకర్ రావు అనుచరులు చేస్తున్న ప్రతి పనిని ప్రజలు గమనిస్తు,ప్రజలు విసుగు చెందారని ,కాంగ్రెస్ పార్టీ వైపే ప్రజలు ఉన్నారని ఆమె అన్నారు. పాలకుర్తి లో కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ నే గెలుస్తుందని ఆమె అన్నారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సురేష్ నాయక్ ,రాజేష్ నాయక్ , ఉప్పల సోమయ్య ,శ్రీ వర్ణ, సోమనర్సయ్య, రవీంద్ర, మార్గం రవీందర్,బి వెంకన్న, మనోహర్, బిక్షపతి , శ్రీను , వనం మోహన్, ఏ సోమేశ్వర్,ప్రసాద్ ,భూక్యా వీరన్న నాయక్ , మహేష్ , హరి గోపాల్ పాల్గొన్నారు.



## చంద్రబాబుకు బెయిల్ మంజూరు పట్ల
# టీడీపీ నేతల హర్షం

(మొదటిపేజీ తరువాయి..)

జరుపుకున్నారు ఈ సందర్భంగా టిడిపి నాయకులు వనస్థలిపురం డివిజన్ టిడిపి అధ్యక్షులు చంద్రశేఖర్ మరియు గుండాల పాడు గ్రామ ఎంపీటీసీ (టీడీపీ పార్టీ) కట్టా ప్రసాద్ మాట్లాడుతూ అక్రమంగా చంద్రబాబు నాయుడు నీ అరెస్టు చేశారని, కానీ ఎప్పుడైనా న్యాయమే గెలుస్తుందని దీనికి ఇదే నిదర్శమని వారన్నారు సింహం బయటకు వచ్చింది కాస్కో జగన్ అని ఆంధ్రప్రదేశ్ సీఎం జగన్ పై విమర్శలు గుప్పించారు హైదరాబాదును అభివృద్ధి చేసిన ఘనత చంద్రబాబుదే అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ టీడీపీ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.







# అంతర్రాష్ట్ర చెక్‌పోస్ట్ వద్ద ముమ్మరంగా వాహనాల తనిఖీలు

## అమ్రాబాద్ ఎస్సై వీరబాబు వెంకటేశ్వర గౌడ్

**అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 31**

తెలంగాణలో 2023 అసెంబ్లీ ఎన్నికల నేపత్యంలో నాగర్ కర్నూల్ జిల్లాలో ఎన్నికల సందర్భంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న అతిపెద్ద చెక్ పోస్ట్ ఇంటర్ రాష్ట్ర చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడం జరిగింది. మంగళవారం ఎన్నికల నేపథ్యంలో వాహనాలు తనిఖీ నిర్వహించారు .ఈ సందర్భంగా అమ్రాబాద్ ఎస్సై వీరబాబు మాట్లాడుతూ.. నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ గైకాడ్ వైభవ్ రంగనాథ్ ఆదేశాల మేరకు ఆమ్రాబాద్ శ్రీశైలం వెళ్లే దారిలో ఇంటర్ స్టేట్ చెక్పోస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని ఇందులో భాగంగానే ఇక్కడ మేము విధులు నిర్వహిస్తున్నాము



.మాతోపాటు ఎక్సైజ్, ఫారెస్ట్ ,సీఆర్పీఎఫ్, బిఎస్ఎఫ్ చెక్ పోస్ట్ ల వద్ద తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. డబ్బు మద్యం బంగారం , గంజాయి మాదక ద్రవ్యాల పై ప్రత్యేక నిగా పెట్టి వచ్చే ప్రతి వాహనాలను బస్సులను బైకులను తదితర వంటి వాటిపై ప్రత్యేక నిగా పెట్టి తనిఖీ క్షుణ్ణంగా చేసిన తర్వాతనే ఇంటర్ స్టేట్ చెక్పోస్ట్ నుండి పంపిస్తున్నాము అన్నారు . ఇప్పటివరకు 06 చెక్ పోస్టులు , (01) ఇంటర్ స్టేట్ చెక్పోస్ట్ మరియు (05) ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్ పోస్టుల వద్ద వచ్చే ప్రతి వాహనాలను 24లె7 ముమ్మర తనిఖీ నిర్వహిస్తున్నాము అని అమ్రాబాద్ ఎస్సై వీరబాబు తెలిపారు .ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకటేశ్వర్ గౌడ్ ఏఈఓ ముంతాజ్ బేగం ఏఈఓ రమేష్, హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్ రెడ్డి, ఫారెస్ట్ ఆఫీసర్ మల్లేష్, పీసీ రాము, ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ ప్రకాష్, ఎఫ్ బి ఓ తేజశ్రీ, సిఆర్పిఎఫ్, బిఎస్ఎఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండియా తపాలా-పోస్ట్ పేమెంట్

# బ్యాంకింగ్‌పై అవగాహన

- **10లక్షల ప్రమాద బీమా.. ఐపీపీబీలో ప్రమాద బీమా పాలసీలు**
- **గ్రామీణ నిరు పేదలకి పోస్టల్ పేమెంట్ బ్యాంకు సేవలు**

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్) అక్టోబర్ 31:**

మండలంలోని అమ్మాపురము క్లస్టర్ పరిధి లో నాలుగు గ్రామాలు అమ్మాపుర%శీ%,జమస్తాన్ పురము, సోమారం, ఖానాపురం గ్రామము లో గ్రామ పంచాయితీ వద్ద పోస్టల్ బ్యాంకింగ్ సేవల పై గ్రామీణ ప్రజలకు ఐపిపిబి రిలేషన్ షిప్ ఎగ్జిక్యూటివ్ సముద్రాల లింగమూర్తి అవగాహన కల్పించారు.గ్రామీణ నిరుపేదలకు అందుబాటు లో ఉండే విధంగా భారత దేశ ప్రభుత్వం పోస్టల్ పేమెంట్ బ్యాంకు ను ప్రజల వద్ద కు తీసుకు వచ్చిందని తెలియ జేస్తూ ప్రజలందరి కీ బ్యాంకు అకౌంట్ లు ఓపెన్ చేయడం జరుగుతుంది.గ్రామీణ ప్రాంతాలలో నిరుపేద కుటుంబాల కు మూడు వందల తొంబై ఆరు రూపాయల తో సంవత్సరాని కి పది లక్ష ల ప్రమాద బీమా కల్పిస్తున్నారు. కార్యక్రమం లో గ్రామ పంచాయతీ సర్పంచ్ చెట్టుపల్లి ఉమారాణి సోమయ్య,ఎఇఒ డి దీపిక,ఐపిపిబి ఎగ్జిక్యూటివ్ గట్ల నరేష్,ఐపిపిబి రిలేషన్ షిప్ ఎగ్జిక్యూట్ ఎస్. లింగమూర్తి,మాజీ గ్రామ సర్పంచ్ ఎం వీరేష్ గౌడ్,ఎంఎస్ గౌడ్,ఎం.సాయిరాంగౌడ్,గాదరబోయిన సంతోష్,వెంకట్ రెడ్డి,ఎం అభి, యాకయ్య వెంకన్న యాకుబ్ పాషా,దేవేందర్,తదితరులు పాల్గొన్నారు.





# అవాస్తవ ప్రచారం మానుకోవాలి

**అచ్చంపేట,(నేటి ఫోకస్ న్యూస్ )అక్టోబర్31**

నాగర్ కర్నూలు జిల్లా, అచ్చంపేట నియోజకవర్గం, వంగూరు మండల పరిధిలోని ఉప్పలపహాడ్ గ్రామంలో మంగళవారం బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు కుందేళ్ళ గణేష్ యాదవ్ అధ్యక్షతనతో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు లాలు యాదవ్ పాల్గొన్నారు. తదుపరి ఆయన మాట్లాడుతూ ఆదివారం భారీ సంఖ్యలో బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు చేసిన ప్రకటన అవాస్తవమని అన్నారు. అందులో భాగంగా అందరూ ఉన్నవారే మళ్లీ కండువా కప్పుకొని వందమంది కలిశారని తప్పుడు ప్రచారం కేవలం ఆరుగురు మాత్రమే కాంగ్రెస్ పార్టీలో చేరారని వారు కూడా త్వరలో తిరిగి పార్టీలోకి వస్తారని తెలిపారు. ఓటర్లను ప్రభావితం చేయడానికి కాంగ్రెస్ నాయకులు చేసే తప్పుడు ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు మండల నాయకులు పాల్గొన్నారు.

## ఓటర్లందరూ ఓటర్ హెల్ప్‌లైన్ యాప్

# వినియోగించుకోవాలి

**మహబూబాబాద్ (నేటి ఫోకస్ న్యూస్) అక్టోబర్ 31:**




ఓటు హక్కును స్వయంగా పరిశీలించుకు నేందుకు ఓటర్లందరూ ఓటర్ హెల్ప్ లైన్ యాప్ ను వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధి కారి జిల్లా కలెక్టర్ శశాంక విజ్ఞప్తి చేశారు. ఫాతి మా స్కూల్లో ఎన్నికల పోలింగ్ తరగతుల శిక్షణ కార్యక్రమాన్ని పురస్కరించుకొని విచ్చేసిన సంద ర్భంగా అదనపు కలెక్టర్ డేవిడ్ తో కలిసి కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్లు తమ ఓటు హక్కు ఉన్నది లేనిది ఓటర్ హెల్ప్ లైన్ యాప్ ను డౌన్లోడ్ చేసుకొని అందులో పరిశీలించుకోవచ్చునని లేని యెడల తక్షణం సంబంధిత బి ఎల్ ఓ కు దరఖా స్తు అందజేయాలన్నారు. ఓటు హక్కు నిర్ధారణ అత్యంత అవసరమని అపోహలకు తావు ఉండద న్నారు భారత ఎన్నికల కమిషన్ ప్రత్యేకంగా ఓట ర్ల కోసం ఈ యాప్ ను రూపొందించడం జరిగిందని దీనిపై విస్తృత ప్రచారం అవసరమ న్నారు.ఓటర్లు కూడా ఓటు హక్కు బాధ్యతగా గుర్తించి తమ పరిసరాల్లోని నిరక్షరాస్యుల వారికి కూడా ఓటు హక్కు నిర్ధారణ చేసి బాసటగా నిలవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల నోడల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# కిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో బహిరంగ సభకు తరలి వెళ్లిన కొల్లాపూర్ ప్రజలు

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారగొండ వెంకటేష్ అక్టోబర్ 31:**

కొల్లాపూర్ పట్టణం నుండి 12వ వార్డులో ఉన్న కిరణ్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఆధ్వర్యంలో వందలాదిగా ప్రజలను పాలమూరు ప్రజా బేరి బహిరంగ సభకు తరలించడం జరిగింది. పట్టణంలోని మహిళలు యువకులు పెద్దలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ జెండాలను పట్టుకొని జూపల్లి కృష్ణారావు గెలిపి దిశగా పాదయాత్ర ద్వారా బహిరంగ సభకు బయలుదేరారు. అదేవిధంగా కిరణ్ గౌడ్ యువ నాయకుడు మా వార్డుకు ఎనలేని సేవలు చేస్తున్నారని ప్రజలు ముక్తకంఠంతో తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థి జూపల్లి కృష్ణారావు, యువ నాయకుడు కిరణ్ గౌడ్ తో పట్టణం మరింత అభివృద్ధి చెందుతుందని ప్రజలు ముక్తకంఠంతో నినాదాలు చేస్తూ తెలిపారు.



# కొల్లాపూర్ పాలమూరు ప్రజాభేరి సభకి తరలిన నల్లమల్ల ప్రజలు

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ అక్టోబర్ 31:**

నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజక వర్గం లోని పాలమూరు ప్రజా బేరి బహిరంగ సభ కు నల్లమల్ల అమ్రాబాద్ మండలం నుండి కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, మహిళలు, యువ కులు భారీగా తరలి వెళ్లారు. ఈ ప్రజా బేరి బహిరంగ సభ అధ్యక్షతన నాగర్ కర్నూల్ జిల్లా డిసిసి అధ్యక్షుడు డాక్టర్ కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా భావి భారత దేశ ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి రాహుల్ గాంధీ, పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి, సీఎల్పీ నాయకుడు బట్టి విక్రమార్క లు హాజరయ్యారు. డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు ఉమ్మడి అమ్రాబాద్ మండలం నుండి వందలాదిగా వాహనాలు బహిరంగ సభకు తరలి వెళ్లడం జరిగింది.

# రుణమాఫీ చేయని ప్రభుత్వాన్ని గద్దెదించాలి

## తమ్మెర విశ్వేశ్వరరావు సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు



**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్) అక్టోబర్ 31:**
బిఆర్ఎస్ ప్రభుత్వ అధినేత కేసిఆర్ గత శాసనసభ ఎన్నికలలో రైతులకు ఇచ్చిన లక్ష రూపాయల రుణమాఫీ ఐదు సంవత్సరాలు పూర్తయిన, ఇంతవరకు కూడా రైతులకు రుణమాఫీ చేయక తాత్సారంచేస్తూ,రైతులను బ్యాంకులలో పంట పెట్టుబడి దొరకక నానా అవస్థలు పడుతున్నారు. రైతులు బ్యాంకుకు వెళితే దొంగల్లాగా బ్యాంకు అధికారులు చూస్తూ, రైతులను నిరాశకు గురి చేస్తున్నారు .ఒక పక్కన పండించిన అన్ని పంటలకు గిట్టుబాటు ధరలు రాక, అదేవిధంగా లక్ష రూపాయల రుణమాఫీ ఇస్తారని నమ్మకం తోటి గత ఐదు సంవత్సరాలు ఆగిన, ఇంతవరకు దాదాపు 60 శాతం మంది రైతులకు రుణమాఫీ ఇప్పుడు కూడా అమలు కాలేదు. కాబట్టి ఈ విధంగా రైతులను నమ్మించి నట్టేట ముంచిన కేసీఆర్ ప్రభుత్వాన్ని ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పి,తప్పక గద్దదించాలని డిమాండ్ చేశారు.భారత కమ్యూనిస్టు పార్టీ తొర్రూర్ మండల సమితి సమావేశం కామ్రేడ్ ధర్మారపు ఎల్లయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న తమ్మెర విశ్వేశ్వరరావు మాట్లాడుతూ.. డబుల్ బెడ్ రూముల కూడా అన్ని గ్రామలలో ఇస్తామని చెప్పి పేదవాళ్ళని మోసం చేయడం జరిగింది. ఒక పక్కన రోజురోజుకు ధరలు పెరుగుతూ ఉంటే ,ఐదు లక్షల పథకాన్ని, మూడు లక్షలకు కుదించటం దేనికి సంకేతం. మూడు లక్షల రూపాయలకు కేసీఆర్ ఇంట్లో,దయాకర్ రావు ఇంట్లో బాత్రూం అయినా నిర్మించే అవకాశం ఉందా అని ప్రశ్నించారు. కాబట్టి పేద మధ్యతరగతి ప్రజలను డబుల్ బెడ్ రూమ్‌లో ఆశలు చూపి ,గత ఎన్నికల్లో ఓట్లను గుంజుకున్నా, ప్రభుత్వం మాట తప్పినందుకు ఖచ్చితంగా ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. అలాగే అంగన్వాడీ మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఎన్నికల కోడ్ తో తప్పించుకోవడానికి చూస్తున్నారు. అదేవిధంగా సెకండ్ ఎఎన్ఎమ్ పరిస్థితి కూడా ఇదే దారిలో ఉన్నది. ఎంతో గొప్పగా చెప్పుకున్నా కాళేశ్వరం ప్రాజెక్టు, నాలుగు సంవత్సరాలకే 20వ పిల్లర్ కృంగిపోవడం దాని నిర్మాణ రావిణ్యానికి నిదర్శనంగా కనిపిస్తున్నది. గత ఐదు సంవత్సరాల క్రితం ఇచ్చిన హామీలనే సంపూర్ణంగా నెరవేర్చలేని బిఆర్ఎస్ ప్రభుత్వం, మళ్ళీ కొత్త హామీల పేరుతో ముందుకొస్తున్నది. మళ్లీ ప్రజలు మోసం చేసేందుకు టిఆర్ఎస్ ప్రభుత్వం చూస్తుంది.ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వాని కి తగిన గుణపాఠం చెప్పాలని,ఈ సందర్భంగా డిమాండ్ చేశారు .ఈ సమావేశంలో సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి బందు మహేందర్ వ్యవసాయ కార్మికసంఘం జిల్లా నాయకులు ఘనపురం లక్ష్మణ్,ఏఐటీయూసీ నాయకులు మంగళపల్లి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## విశ్వబ్రాహ్మణ మహాసభ జయప్రదం చేయాలి

**- జిల్లా అధ్యక్షుడు బండోజు ఉపేంద్ర చారి**

**మహబూబాబాద్ (నేటి ఫోకస్ న్యూస్) అక్టోబర్ 31:**
హైదరాబాద్ లో జరిగే విశ్వబ్రాహ్మణ మహాసభ విజయవంతం చేయాలని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా తరలి రావాలని పిలుపునిచ్చారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద విశ్వబ్రాహ్మణులు సమావేశం జరిగింది. హైదరాబాద్ లోని నాగోల్ లో నవంబర్ 2వ, తారీఖున మధ్యాహ్నం గం. 2.00 లకు జరిగే మహాసభ కు భారీ ఎత్తున తరలి రావాలని మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు బండోజు ఉపేంద్ర చారి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో 7 శాతం ఉన్న విశ్వ బ్రాహ్మణులకు సార్వత్రిక ఎన్నికల్లో సరైన గుర్తింపు ఇవ్వలేదని విస్మయం వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో విశ్వబ్రాహ్మణులు ప్రముఖ పాత్ర వహించారు. ఆచార్య జయశంకర్ సార్ ఉద్యమ రచయితగా నిలిచారు. ఆయనకు గుర్తింపు లేదు. తెలంగాణ రాష్ట్ర పోరాటంలో తొలి, మలి దశలలో మారోజు వీరన్న పోరాటం మరువలేనిది. శ్రీకాంత చారి ఆత్మ బలిదానం తెలంగాణ ఉద్యమాన్ని తారా స్థాయికి తీసుకు పోయింది. అయిన విశ్వబ్రాహ్మణులకు తెలంగాణ రాష్ట్రం సముచిత స్థానం కల్పించలేదు. మన ఆశయాలు, లక్ష్యాలు సాధించడానికి ఐక్య కార్యాచరణ చేపట్టాలని చెప్పారు. ఈ మహాసభ ను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గుండోజు దేవేందర్, కత్రోజు వేణు, పోలోజు వేంకటేశ్వర్లు, సిరికొండ వెంకన్న, దూదికట్ల సోమయ్య, కొల్లేటి సుదర్శనాచారి, పాండురంగ చారి, తాటికొండ పూర్ణా చారి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి



**అమ్రాబాద్ (నేటి ఫోకస్‌న్యూస్) అక్టోబర్ 31**
భారతరత్న భారతదేశానికి తొలి మహిళా ప్రధాని గరీబ్ హటావో 20 సూత్రాల పథకం మరియు బియ్యం కొరత లేకుండా అనేక ప్రాజెక్టుల నిర్మించి ప్రజలకు కూడు,గూడు,గుడ్డ కానా కపుడ ఔర్ మకాన్ అనే నినాదంతో ప్రజల గుండెల్లో దేవతగా నిలిచిన ఉక్కు మహిళ ఉక్కు మనిషి ప్రపంచ ఖ్యాతిని పొందిన భారతరత్న ఇందిరా గాంధీకి మన్ననూర్ గ్రామంలో ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీనివాసులు, మండల కో ఆప్షన్ నెంబర్ రహీం, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి సంబు వెంకటరమణ,మాజీ ఎంపీపీ పేర్ముల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ శివాజీ ,బాలు, సుజాత ,కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థల సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని నినాదాలు ఇస్తూ చేసిన సేవలను కొనియాడారు.

## దేశ ఐక్యతకు పాటుపడిన పటేల్..

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్) అక్టోబర్ 31:**
దేశ ఐక్యతకు పాటుపడిన స్ఫూర్తి ప్రదాత సర్దార్ వల్లభాయ్ పటేల్ అని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రెబ్బ శ్రీనివాసరావు అన్నారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి పురస్కరించుకొని ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సమైక్యత దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. దానిలో భాగంగా క్విజ్, వ్యక్తిత్వ పోస్టర్ మేకింగ్ పోటీలు నిర్వహించారు. జాతీయ సమైక్యతకు పాటుపడతామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. ఉక్కు సంకల్పంతో స్వతంత్ర భారతాన్ని ఐక్యంగా ఉంచిన మహనీయులు పటేల్ అని కొనియాడారు.స్వాతంత్ర్యం అనంతరం దేశంలోని అనేక సంస్థాలను విలీనం చేశా రన్నారు. తొలి ఉప ప్రధానిగా, హెూంమంత్రిగా అనేక సంస్కరణలు ప్రవేశపెట్టి దేశాభివృద్ధికి విశేష కృషి చేశారన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బరిగెల నారాయణ,అధ్యాపకులు రమేష్ కుమారస్వామి, సువర్ణ , అన్నపూర్ణ, నర్సయ్య , ఉప్పలయ్య చారి, శివ మల్లయ్య, అనిత ,రాజేష్, అలీ,వాలంటీర్లు పాల్గొన్నారు.




## కారు.. ప్రచార జోరు

- బీఆర్ఎస్ వెంటే ప్రజలు
- అభివృద్ధిని చూసి ఆదరించండి..

**అమ్రాబాద్ (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 31:**
అమ్రాబాద్ మండలంలో గ్రామ గ్రామాన బి ఆర్ ఎస్ అభ్యర్థుల ప్రచారం జోరుగా సాగుతోంది. వాడవాడలా.. ఇంటింటికి.. గడపగడపకు.. తిరుగుతూ ..బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ, మేనిఫెస్టోలోని అంశాలపై అవగాహన కల్పిస్తూ విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. మంగళవారం అమ్రాబాద్ మండలంలోని మన్ననూరు గ్రామం అంబేద్కర్ కాలనీలో టిఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారంలో భాగంగా అభివృద్ధి నిరంతరాయంగా కొనసాగాలంటే బి ఆర్ ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని పార్టీ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు పోలం సతీష్, యూత్ అధ్యక్షులు మల్లేష్, పార్టీ సీనియర్ మహేందర్ గౌడ్, శమీ మరియు పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

